## పెన్నహోబిళంలో లక్ష్మినరసింహస్వామి సంకీర్తన

ఉరవకొండ, నవంబర్ 21 ప్రభాతవార్త



సంకీర్తనకు ముందు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవారి ఉత్సవమూర్తులకు పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిళం లక్ష్మినరసింహస్వామి సన్నిధిలో శ్రీ శోభకృత్‌నామ సంవత్సరం కార్తీక శుద్ధ నవమి మంగళవారం స్వామివారి సంకీర్తన కార్యక్రమం ఉరవకొండకు చెందిన పరిమళ భజన మండలిచే భక్తిశ్రద్ధలతొ కొనసాగింది. హిందూ దేవాదాయ ధర్మాదాయశాఖ ఆదేశాల మేరకు ధర్మప్రచార వారోత్సవాల్లో భాగంగా 3వ రోజు సంకీరక్తన కార్యక్రమానికి ముందు ప్రధాన ఆలయంలో శ్రీవారి మూలవిరాట్‌కు, కళ్యాణవేదికలో శ్రీదేవి,భూదేవిసమేత శ్రీవారి ఉత్సవమూర్తులకు ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి కె.విజయ్‌కుమార్, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బూదగవిలో 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం

**-జండా, బోర్డును ఆవిష్కరించి బ్రోచర్లు విడుదలచేసిన ప్రజాప్రతినిధులు**

ఉరవకొండ, నవంబర్ 21 ప్రభాతవార్త



ఇంటింటికీ ప్రచారం చేస్తున్న ఎంపీపీ, వైస్ ఎంపీపీ తదితరులు

మండల పరిధి లోని బూదగవి గ్రామంలో మంగళవారం 'వై ఏపీ నీడ్స్ జగన్' (ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే..) కార్యక్రమం జరిగింది. స్థానిక గ్రామ సచివాలయంవద్ద సర్పంచ్ లక్ష్మిదేవి అధ్యక్షతన జరిగిన సమావేశానికి ఎంపీపీ యం.నరసింహులు, వైస్ ఎంపీపీ వై.శ్రీనాథ్‌రెడ్డి, కమ్మ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ బి.తేజోనాథ్, మాజీ జెడ్పీటీసీ ఎస్.తిప్పయ్య, వైసీపీ పార్టీ మండల అధ్యక్షులు బోయ సుంకన్న, మండల సమన్వయకర్త మూలగిరిపల్లి ఓబన్న, ఈఓఆర్‌డీ పి.చంద్రమౌళి హాజరయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామ సచివాలయం పరిధిలో అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించే బోర్డు ఆవిష్కరించారు. అనంతరం వైసీపీ నాయకులు గ్రామంలోని ప్రధాన కూడలివద్ద జండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఇంటింటికీ వెళ్లి గడిచిన నాలుగున్నరేళ్లలో ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి నేతృత్వంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించేందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలతోపాటు ఇంటింటికీ వెళ్లి బ్రోచర్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు ధనుంజయ, భీమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## వ్యాసరచన పోటీల్లో విద్యార్థినులకు బంగారు పతకాలు

**-పతకాలు, సర్టిఫికేట్లు అందించిన టాటా బిల్డింగ్ ఇండియా కంపెనీ**

ఉరవకొండ, నవంబర్ 21 ప్రభాతవార్త



బంగారు పతకాలు సాధించిన విద్యార్థినులతో హెచ్ఎం విజయభాస్కర్‌రెడ్డి తదితరులు

మండల పరిధి లోని బూదగవి జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థినులు వ్యాసరచన పోటీల్లో బంగారు, రజత, కాంస్య పతకాలు సాధించారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయ భాస్కర్‌రెడ్డి తెలిపారు. టాటా బిల్డింగ్ ఇండియా కంపెనీ, పాఠశాల ఫిజికల్ సైన్సు ఉపాధ్యాయులు మృత్యుంజయ సంయుక్తంగా ఆదివారం ఈ పోటీలు నిర్వహించగా పాఠశాలలో సీనియర్ విద్యార్థిని 10వ తరగతికు చెందిన కె.జాహ్నవి బంగారు పతకం, యం.లహరి రజత, సి.ఉమాజ్యోతి కాంస్య పతకాలు, జూనియర్స్ విభాగంలో బి.నవ్య బంగారు, బి.నాగేశ్వరి రజత, బి.నందిని కాంస్య పతకాలు సాధించారన్నారు. పతకాలు సాధించిన విద్యార్థినులకు సోమవారం టాటా బిల్డింగ్ ఇండియా కంపెనీ పతకాలు, సర్టిఫికెట్లను అందిజేసిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నల్లప్ప, నాసీర్, శ్రీనివాసులు, నాగరాజు, భారత్, పీడీ ప్రవీణ్, లలిత, జబీనా పాల్గొన్నారు.

## టీడీపీ నుండి పలువురు వైసీపీలో చేరిక

**-సాదరంగా ఆహ్వానించిన యువనేత వై.ప్రణయ్‌రెడ్డి**

ఉరవకొండ, నవంబర్ 21 ప్రభాతవార్త



పార్టీలో చేరిన వారితో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం జోనల్ ఇంచార్జ్ వై.ప్రణయ్‌రెడ్డి

మండల పరిధి లోని ఆమిద్యాల గ్రామానికి చెందిన పలువురు టీడీపీ నాయకులు వైసీపీ లో చేరారు. పట్టణం లోని స్థానిక వైసీపీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో వైసీపీ యువజన విభాగ జోనల్ ఇంచార్జ్ వై.ప్రణయ్‌రెడ్డి సమక్షంలో టీడీపీ నాయకులు గుడిసె ఆనంద్, గడిసె లక్ష్మి, ఉడేగోలం సంజీవ్, బళ్లారి ఎర్రిస్వామి, అద్దాల రామన్న తదితరులు పార్టీలో చేరగా వారికి యువనేత పార్టీ కండువాకప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి నియోజకవర్గంలో చేపుడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులమై పార్టీలో చేరామన్నారు. యువనేత వై.ప్రణయ్‌రెడ్డి మాట్లాడుతూ పార్టీలో చేరిన వారికి ఎప్పుడూ అండగా ఉంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కమ్మ, కురుబ కార్పొరేషన్ల రాష్ట్ర డైరెక్టర్లు బి.తేజోనాథ్, కె.గోవిందు, పార్టీ రూరల్ మండల అధ్యక్షులు బోయ సుంకన్న, ఆమిద్యాల గ్రామ సర్పంచ్ శ్రీరాములు, వైసీపీ ఇతర నాయకులు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని వ్యక్తి మృతి

గుత్తి, నవంబర్ 21 ప్రభాతవార్త



వ్యక్తి మృతి చెందిన దృశ్యం

గుత్తి పట్టణంలోని అనంతపురం రోడ్డులో వున్న ఓ పెట్రోల్ సమీపంలో గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందాడు. పంచ, అంగీ ధరించిన ఇతనికి దాదాపు 60 సంవత్సరాల వయసు వుంటుందన్నారు. మృతుని ఆచూకి తెలియరాలేదు. మృతుని ఆచూకి తెలిసిన వారు సమాచారం అందించాలని సిఐ వెంకటరామిరెడ్డి, ఎస్ఐ నబీరసూల్ పేర్కొన్నారు.

## 5 ఇళ్ల నిర్మాణం పూర్తి

అగళి, నవంబర్ 21 ప్రభాతవార్త

గత జగన్ ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుంచి అగళి మండలంలో 5ఇళ్ల నిర్మాణాలు పూర్తిఅయ్యాయి. పిఎంఎవై గ్రీమీణ్‌కింద అగళి మండలానికి 236ఇళ్లుమంజూరు అయితే ఇందులో ఇప్పటి వరకు 5 ఇళ్ల నిర్మాణం పూర్తి అయినట్లు మండల సర్వ సభ్య సమావేశంలో ఏఈ తెలిపారు. 139 ప్రోగ్రెస్‌లో ఉన్నట్లు ఏఈ అరుణ్‌కుమార్ తెలిపారు. నాలుగున్నరేళ్లలో ఐదు ఇళ్ల నిర్మాణాలు పూర్తి అయితే మిగతా వాటి పరిస్థితి ఏంటని మండల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. మంజూరు అయిన ఇళ్లను సత్వరమే పూర్తి చేస్తే ఎందో గౌరవ ప్రధాంగా ఉంటుందని, మంజూరైన వాటి నిర్మాణాలను సత్వరమే పూర్తి చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## అప్పుల భారంతో సతమతమవుతున్నా ఆత్మహత్య చేసుకుంటా..!

**- జీవనరేఖ కాల్ సెంటర్‌కు ఫోన్ చేసిన ఆమిద్యాలకు చెందిన రైతు**

**- ఆమిద్యాల గ్రామానికి వెళ్లి విచారణ జరిపిన ఆర్డీఓ బృందం**

ఉరవకొండ, నవంబర్ 21 ప్రభాతవార్త



పిర్యాదుపై గ్రామంలో చర్చించుకొంటున్న ఆర్డీఓ శ్రీనివాసులురెడ్డి, తహాశీల్దార్ శ్రీధరమూర్తి, ఏవో శుభకర్, ఎస్ఐ వెంకటస్వామి తదితరులు

వ్యవసాయం కోసం చేసిన అప్పులు అధికమై తీవ్ర మనోవేదకనకు గురవుతున్నానని తనకు ఆత్మహత్య తప్ప మారో మార్గం కనబడటం లేదంటూ మండల పరిధిలోని ఆమిద్యాల గ్రామానికి చెందిన రమేష్ అనే రైతు జీవనరేఖ టోల్ ఫ్రీ నంబర్‌కు ఫోన్ చేసిన క్రమంలో మంగళవారం గుంతకల్లు ఆర్డీఓ శ్రీనివాసులురెడ్డి బృందం గ్రామానికి వెళ్లి విచారణ చేపట్టింది. జీవనరేఖకు అందించిన పిర్యాదు ఆధారంగా జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు గ్రామానికి వెళ్లిన అధికారుల బృందం బాధిత రైతు రమేష్ తో మాట్లాడాలని ప్రయత్నించగా ఆయన గ్రామంలో లేరని ఆయన కుటుంబమంతా కర్నాటకకు వెళ్లారని స్థానికులు అధికారులకు తెలియజేశారు. రమేష్ ఈనెల 13వ తేదీన జీవనరేఖ కాల్ సెంటర్‌కు ఫోన్ చేసి తాను తన తల్లి పేరుమీదున్న భూమినిసాగు చేస్తూ జీవిస్తున్నానని అయితే వ్యవసాయం గిట్టుబాటుకాక పంటలు చేతికందక నష్టం ఏర్పడగా పెట్టుబడుల కోసం తెచ్చిన అప్పులు 8లక్షల రూపాయలకు పేరుకుపోయాయని వాటిని తీర్చలేని పరిస్థితుల్లో ఉన్నానని తనకు ఆత్మహత్యతప్ప మరోమార్గం కనబడటంలేదని చెప్పినట్లు అధికారుల ద్వారా తెలిసింది. ఈక్రమంలోనే విచారణ జరిపిన ఆర్డీఓ బృందం అతని ముగ్గురు కుమార్తెలను చదివించడానికి, అతను వ్యవసాయాన్ని కొనసాగించడానికి అవసరమైన ప్రోత్సాహం కల్పించడానికి ప్రభుత్వం ద్వారా సాయం చేయడానికి, అతనికి గ్రామంలో ఇంటిస్థలం మంజూరు చేయడానికి నివేదికను తయారు చేస్తున్నట్లు తెలియవచ్చింది. బాధిత రైతు కర్నాటక నుండి తిరిగిరాగానే అతనికి కౌన్సిలింగ్ నిర్వహించి ప్రభుత్వం తరపున భరోసా కల్పించనున్నట్లు సమాచారం. ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ శ్రీధరమూర్తి, ఏవో శుభకర్, ఎస్ఐ వెంకటస్వామి, ఆర్ఐ రామకృష్ణ, వీఆర్ఓ రాధమ్మ తదితరులు ఉన్నారు.

## గుత్తిఆర్ఎస్‌లో అగ్నిప్రమాదం

గుత్తి, నవంబర్ 21 ప్రభాతవార్త



అగ్ని ప్రమాదం జరిగిన దృశ్యం

గుత్తి ఆర్ ఎస్ లోని సూరసింగనపల్లికాలనీలో లక్ష్మీదేవి అనే మహిళ ఇంటిలో మంగళవారం అగ్నిప్రమాదం సంభవించింది. షార్ట్‌సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగాయి. అయితే ఈ సంఘటనలో ఎలాంటి ప్రాణాపాయం జరగలేదు. దాదాపు లక్ష రూపాయల మేర ఆస్తినష్టం జరిగింది. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## యువరైతు ఆత్మహత్య ఘటనపై విచారణ

**-ఆమిద్యాలకు వెళ్లి విచారణ చేపట్టిన ఆర్డీఓ శ్రీనివాసులురెడ్డి బృందం**

ఉరవకొండ, నవంబర్ 21 ప్రభాతవార్త



ఆత్మహత్య చేసుకున్న యువరైతు కుటుంబ సభ్యులను విచారిస్తున్న గుంతకల్లు ఆర్డీఓ శ్రీనివాసులురెడ్డి

వ్యవసాయం కోసం చేసిన అప్పుల భారం అధికమై పురుగుల మందు తాగి యువరైతు గొల్ల దాసరి సాయికృష్ణ ఆత్మహత్య చేసుకున్న ఘటనపై మంగళవారం గుంతకల్లు ఆర్డీఓ శ్రీనివాసులురెడ్డి నేతృత్వంలోని బృంద ం రైతు స్వగ్రామమైన మండల పరిధిలోని ఆమిద్యాలలో విచారణ చేపట్టింది. ఆత్మహత్య చేసుకున్న యువరైతు సాయికృష్ణ ఇంటికి వెళ్లిన బృందం అతని తల్లిదండ్రులు రామాంజినేయులు, ఆదిలక్ష్మి, ఇతర కుటుంబ సభ్యులు, రైతులతో వివరాలు సేకరించింది. సాయికృష్ణ పేరుమీద ఎంత భూమి ఉంది, అందులో ఏఏ పంటలు సాగు చేశాడు, పెట్టుబడి కోసం ప్రభుత్వ బ్యాంకులు, ప్రైవేటు వ్యక్తుల నుండి ఎంత అప్పు తీసుకున్నాడు, పంటలు నష్టపోవడానికి కారణమేంటి అన్న విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఆదివారం రాత్రి యువరైతు ఆత్మహత్యకు పాల్పడటానికి కారణమైన అంశాలు తదితర వాటిపై వివరాలు నమోదు చేసుకున్నారు. విచారణలో వెల్లడైన విషయాల ఆధారంగా సాయికృష్ణది రైతు ఆత్మహత్యేనా లేక ఇతర కారణాలేమైనా ఉన్నాయా అన్న విషయమై కమిటీ సమావేశమై నిర్ణయించనున్నట్లు సమాచారం. ఈ కార్యమ్రంలో తహాశీల్దార్ జి.శ్రీధరమూర్తి, మండల వ్యవసాయాధికారి జి.శుభకర్, రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ, వీఆర్ఓ రాధకృష్ణ, వీఏఏ చిక్కన్న తదితరులు పాల్గొన్నారు.

## గుత్తిలో 6 దుకాణాల్లో చోరీలు

గుత్తి, నవంబర్ 21 ప్రభాతవార్త



గుత్తిలో దొంగతనం జరిగిన దృశ్యం

గుత్తి పట్టణం నడిబొడ్డున గాంధీచౌక్ సమీపంలో గుంతకల్లు రోడ్డులో సోమవార ం అర్ధరాత్రి 6 దుకాణాల్లో చోరీలు జరిగాయి. చంద్రశేఖర్, నాగరాజు, మైను, దాదు, నాగేశ్వర్‌రెడ్డిలకు చెందిన మెడికల్, ఫర్టిలైజర్స్, టీ దుకాణాల్లో ఈ దొంగతనాలు చోటు చేసుకున్నాయి. దాదాపు 12 వేల రూపాయల నగదు, ఒక సెల్‌ఫోన్ చోరీకి గురైనట్లు తెలుసో ్తంది. గతంలో ఇదే ప్రాంతంలో వరుసగా చోరీలు జరిగిన సంఘటనలు వున్నాయి. అందిన మేరకు పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## యుటిఎఫ్ రామగిరి మండల నూతన శాఖ ఏకగ్రీవ ఎన్నిక

రామగిరి, నవంబర్ 21 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) రామగిరి మండల సర్వసభ్య సమావేశం మంగళవారం సాయంత్రం మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల, గంతిమర్రిలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు శెట్టిపి జయచంద్రారెడ్డి హాజరై మాట్లాడుతూ.. అధ్యయనం, అధ్యపనం సామాజిక స్పృహ లక్ష్యాలతో నిరంతరం ప్రభుత్వ విద్యా రంగ పరిరక్షణకై, ఉపాధ్యాయుల సంక్షేమం, హక్కుల సాధనకై పోరాడుతున్న యుటిఎఫ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే ఒక లక్షకు పైగా సభ్యత్వం కలిగి ఉన్న ఏకైక ఉపాధ్యాయ సంఘం యుటిఎఫ్‌ను ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులందరూ బలపరచాలని పిలుపునిచ్చారు. సమావేశ అనంతరం యుటిఎఫ్ రామగిరి మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ప్రకటించడం జరిగింది. అధ్యక్షులు బాలగొండ శివయ్య, ప్రధాన కార్యదర్శి ఎ.వినయ్‌కుమార్‌రెడ్డి, గౌరవాధ్యక్షులు బి.గోపాల్‌రెడ్డి, ఉపాధ్యక్షురాలు బి.పద్మజ, ఉపాధ్యక్షులు ఎన్.వెంకటశివారెడ్డి, కోశాధికారి ఎం.రామకృష్ణారెడ్డి, జిల్లా కౌన్సిలర్స్ సకల చంద్రశేఖర్, ఇ.మల్లేసు, పి.సురేష్, ఎస్.ప్రసాద్ వీరితోపాటు మండల కార్యవర్గ సభ్యులుగా తులసిమ్మ, మల్లికార్జున, విజయ్, నాగసేన కుమార్, ఉమా మహేష్, తదితరులను ఏకగ్రీవంగా ప్రకటించారు.

## వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వంలో భవన నిర్మాణ కార్మికుల జీవితాలు కుదేలు

**- టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి సవిత**

పెనుకొండ, నవంబర్ 21 ప్రభాతవార్త



భవన నిర్మాణ కార్మికులతో మాట్లాడుతున్నసవిత

వైఎస్ఆర్‌సివి ప్రభుత్వంలో భవన నిర్మాణ కార్మికుల జీవితాలు కుదేలైయ్యాయని తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి సవిత అన్నారు. మంగళవారం పట్టణంలో భవన నిర్మాణ కార్మికులతో ఆమె మాట్లాడారు. రాష్ట్రంలో ఎక్కువ మందికి ఉపాధి కల్పిస్తున్న రంగాలలో భవన నిర్మాణ రంగం మూడో స్థానంలో ఉందన్నారు. రాష్ట్రంలో 60 లక్షల మంది భవన కార్మికులు ఉన్నారని, 70 శాతం మంది పరిస్థితి ఆగమ్య గోచరంగా మారిందన్నారు. ఆక్రమణ ఇసుక తరలింపులు, సిమెంట్, ఇనుము, ఇసుక ధరలు విపరీతంగా పెరగడం వల్ల వారికి ఉపాధి లేక జీవితాలు దుర్భరంగా మారాయి అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత తమకు న్యాయంగా రావాల్సిన ఒక్క క్లెయింలు పరిష్కారానికి నోచుకోలేదని కార్మికులు తెలిపారన్నారు. ఇసుక అక్రమ రవాణా, అధిక ఇసుక ధరల కారణంగా భవన కార్మికుల తలసరి అప్పు రూ.40 నుంచి రూ.90వేల ఉందన్నారు. ఇసుక, సిమెంట్, స్టీల్, మట్టి అధిక ధరల కారణంగా నిర్మాణరంగం సన్నగించిందన్నారు. దీంతో కార్మికులు ఇతర రాష్ట్రాలకు వలస పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి వెంకటరమణ, మాజీ మండల కన్వీనర్ శ్రీరాములు, గుట్టూరు మాజీ సర్పంచు సూర్యనారాయణ, గుడిపల్లి మాజీ సర్పంచు రంగప్ప, మాజీ ఎంపిటిసి రమణమ్మ, త్రివేంద్రనాయుడు, బాబుల్ రెడ్డి, పోతన్న, శ్రీనివాసులు, వెంకటేష్, గోవిందప్ప, వె ంకటేష్, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భూ రీ సర్వే కాదు భూ భక్షక సర్వే

**- మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి**

మడకశిర టౌన్, నవంబర్ 21 ప్రభాతవార్త



రైతులకు మద్దతుగా నిరసన తెలుపుతున్న మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి



సచివాలయం ఎదుట భూ సర్వే నుంచి వచ్చిన సాస్టుక్ జెరాక్స్‌లను తగలబెడుతున్న రైతులు

భూ సంరక్షణ పథకం భూ బక్షక పథకంగా మారడంతో రైతులు టిడిపి జనసేన పార్టీ నేతలు మూకుమ్మడిగా గ్రామ సచివాలయం వద్ద ఆందోళనకు దిగిన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. భూ సంరక్షణ పథకం ద్వారా మండలంలో చేపట్టిన తొలి డ్రోన్ కెమెరా సర్వే అబాసు పాలై రైతులకు తీవ్ర ఆవేదన మిగిలింది. తాజాగా సర్వే ప్రకారం పాస్ బుక్కులు పంపిణీ చేసినప్పుడు రైతుల పాస్ పుస్తకాల్లో ఎడాపెడ భూమి ఆవిరైన విషయం ఆందోళన కలిగించింది. దీంతో టిడిపి, జనసేన నేతలు రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి ఆంధ్వర్యంలో సచివాలయం ముందు ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా రైతులు అధికారులపై విరుచుకుపడ్డారు. మా భూమిని ముగ్గురు వ్యక్తులకు చూపించారు. నాకు ముగ్గురు మొగుళ్ళు ఎక్కడి నుంచి వచ్చారంటూ నిలదీస్తూ నాకు చూపించండి అంటూ ఓ మహిళ ఆవేదన వ్యక్తం చేసిన సంఘటన హృదయ విధారకంగా అగుపించింది. 9 ఎకరాల 56 సెంట్లు భూమి ముగ్గురు అన్నదమ్ములు పంచుకున్నారు. వన్‌బిలు వేరువేరుగా ఉన్నప్పటికీ అందరికీ మూడెకరాలు ఉంటే అధికారులు ప్రతి ఒక్కరికీ 9 ఎ కరాల యాభై ఆరు సెంట్లు భూమి పట్టాలో ఇచ్చారు. మరికొద్దిమంది రైతులకు నాకు ఉండాల్సిన దానికంటే 20 సెంట్లు తక్కువగా ఉందని మరొకరు 49 సెంట్లు తక్కువగా ఉందని ఇలా ప్రతి రైతు తన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పంచాయితీ పరిధిలో 1680 మంది రైతులు 6409 ఎకరాల భూమి ఉంది. ఇందులో 80 శాతం మేర రైతులకు తక్కువ పడటం లేదా ఎడుక్కువ పడటం అగుపించిన సన్నివేశాలే అధికంగా కనిపించింది. అధికారులు గుడ్డిగా రైతులను మమేకం చేసుకుని భూ సర్వే నిర్వహించి ఉంటే ఇలాంటి పరిస్థితి దాపురించేది కాదని నేతలు అధికారులను నిలదీశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి మాట్లాడుతూ.. ఇది జగనన్న భూ సంరక్షణ పథకం కాదు.. భూ బక్షక పథకంగా పేర్కొన్నారు. ప్రజలకు ఏదో చేస్తామని ము ఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి రైతులకు భూముల విషయంలో అభద్రతా భావాన్ని కలిగిస్తున్నారని, రైతుకు భూమికి ఉన్న అనుబంధం ఎడ తెగని బంధం అని, అది భార్య పిల్లల కంటే ఎక్కువ అని అలాంటి భూమి విషయంలో మీరు చేసిన తీరు వల్ల ఎంతో మంది రైతులు గుండె ఆగి మరణించే పరిస్థితి కలి ్పస్తున్నారుఅన్నారు. ఈకార్యక్రమంలో టిడిపికి చెందిన శ్రీనివాసులు మూర్తి, మల్లికార్జున, డాక్టర్ కృష్ణమూర్తి, స్థానిక సర్పంచు నాగరాజు కన్నా, కోట్ల రంగే గౌడు, నారాయణగౌడ్, నరసేగౌడ్; సదాశివరెడ్డి, జనసేనకు చెందిన శివాజీ, ఆనంద్, నగేష్, నేతలు పాల్గొన్నారు.

## తాడిమర్రిలో ఇంటింటా మొక్కలు పంపిణీ

తాడిమర్రి, నవంబర్ 21 ప్రభాతవార్త



మొక్కలు పంపిణీ చేస్తున్న దృశ్యం

ధర్మవరం నియోజకవర్గంలో తాడిమర్రిలో మంగళవారం తెలుగుదేశం పార్టీ నేతలు మొక్కలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. పరిటాల రవీంద్ర మెమోరియల్‌ట్రస్టు ఆధ్వర్యంలో మొక్కలు పంపిణీ కార్యక్రమంలో భాగంగా గత 10 రోజులుగా నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా మంగళవారం తాడిమర్రిలో ఇంటింటికీ వెళ్లి మొక్కలపంపిణీ చేసి మొక్కల పెంపకం ఆవష్యకతను గురించి ఇంటింటికీ తిరిగి వివరించారు. రాష్ట్రంలోనే మొదటి సారిగా పరిటాల శ్రీరామ్ ఇటువంటి బృహత్తరమైన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని అన్నారు. శ్రీకాకుళం నుంచి కింజరపు రామ్మోహన్‌నాయుడు వీటి గురించి ఆరాతీసి స్వయంగా అతనే చూడాలని గురువారం తాడిమర్రి మండలం నెడిగల్లుకు వస్తున్నట్లు చెప్పారన్నారు. ఈ కార్యక్రమం ద్వారా రాబోయే తరాల వారికి పర్యవరణం, వర్షాలు కురవడం తదితర వాటిపై విద్యార్థులకు భావి తరానికి ఆదర్శంగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి కన్వీనర్ కూచి రామ్మోహన్, మాజీ ఎంపిపి కొనెదెల రాజశేఖర్, వీరబొమ్మ మల్లికార్జున, మురళీ, ఎం.లక్ష్మినారాయణ, గణేష్, రామానాయువడు, పక్కీరా రెడ్డి, పాపానాయుడు, బిసి సెల్ నాయకుడు ముసుగు శ్రీనివాసులు, రవీంద్రారెడ్డి, హరినాథ్, చలపతి, మేడిమాకుల పల్లి బాబు, సాంబ, దుర్గా తదితరులు పాల్గొన్నారు.

## నేడు కరియమ్మదేవి నూతన విగ్రహ ప్రతిష్టాపన ఆంజనేయస్వామి గోపుర స్థాపన కార్యక్రమం

**అమరాపురం,నవంబర్ 21,ప్రభాతవార్త:** మండల పరిధిలో నిద్రగట్ట గ్రామంనందువెలసిన శ్రీకరిమయ్యదేవి నూతన విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమ మరియు శ్రీ ఆంజనేయ స్వామి నూతన దేవాలయ గోపుర కళస ప్రతిష్టాపన కార్యక్రమాన్ని బుధవారం నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వహకులు మరియు సంబంధిత గ్రామ ప్రజలు తెలిపారు.కావున భక్తాదులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి పూజా కార్యక్రమాలను,ఆంజనేయస్వామి దేవాలయంలో జరిగే పూజా కార్యక్రమాలను జయప్రదం చేయాలని వారు కోరారు.

## డిఇఓపై విచారణకు వచ్చిన ఉన్నతాధికారులు

**-తాము ఎలాంటి ఫిర్యాదులు చేయలేదన్న ప్రైవేటు పాఠశాలల యాజమాన్యం**

కొత్తచెరువు, నవంబర్ 21, ప్రభాతవార్త



డిఇఓ కార్యాలయంలో విచారణ చేస్తున్న ఆర్‌జెడి కార్యాలయ అధికారులు



తాము ఎటువంటి ఫిర్యాదు చేయలేదని లిఖితపూర్వకంగా అందిస్తున్న ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు

శ్రీసత్యసాయి జిల్లా విద్యాధికారి తమను ఇబ్బందులకు గురి చేస్తున్నారంటూ కొంత మంది ప్రైవేటు పాఠశాలల యాజమన్యాలు ఫిర్యాదు చేశాయని కడప ఆర్‌జెడి కార్యాలయం నుండి ఉన్నతాధికారులు విచారణ నిమిత్తం రాగా, తాము ఎటువంటి ఫిర్యాదులు చేయలేదని ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు తెలియజేసిన సంఘటన సత్యసాయిజిల్లా విద్యాశాఖ కార్యాలయంలో చోటు చేసుకుంది. వివరాల ప్రకారం కొంతమంది ప్రైవేటు సంఘాల యాజమాన్యం అని చెప్పుకుంటూ సెప్టెంబర్ 2, సెప్టెంబర్ 5వ తేదిన ఆర్‌జెడి కార్యాలయంలో ఫిర్యాదు చేయడంతో స్పందించిన ఆర్‌జెడి ప్రతాప్ రెడ్డి విచారణకు ఆదేశించారు. దీంతో మంగళవారం కడప ఆర్‌జెడి కార్యాలయం నుండి ఎడి అరుణ్‌కుమార్, సూపరింటెండెంట్ బాబు నాయక్‌లు డిఇఓపై విచారణ నిమిత్తం కొత్తచెరువులోని డిఇఓ కార్యాలయంకు విచ్చేశారు. అయితే ఫిర్యాదు దారులు రావాల్సిందిగా సూచించినప్పటికీ ఎకరూ రాకపోగా, గుర్తింపుపొం దిన ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలను పిలిపించారు. అయితే వారు దీనిపై స్పందిస్తూ తాము డిఇఓపై ఎలాంటి ఫిర్యాదులు చేయలేదని, గుర్తింపుపొందని పాఠశాలలకుచెందిన కొంత మంది సంఘం నాయకులు చేసి ఉండవచ్చని తెలియజేశారు. డిఇఓపై తమకు ఎటువంటి ఆక్షేపణలు లేవని వారు స్పష్టం చేయడంతో అధికారులు చేసేది లేక వెనుదిరిగారు. దనిపై డిఇఓ స్పందిస్తూ ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు తప్పనిసరిగా ప్రభుత్వనిబంధనల మేరకు నడుచుకోవాలని, అలాంటి వారికే గుర్తింపు ఇవ్వడంకానీ,రెన్యువల్‌చేయడం కానీ జరుగుతుందని, లేనిపోని అవాస్తవాలతో ఎవరైనా ఇటువంటి చర్యలకు పాల్పడితే కఠినంగా వ్యవహరించాల్సి వస్తుందని ఆమె హెచ్చరించారు.

## వ్యాసరచన పోటీల విజేతలకు బహుమతులు ప్రదానం

పుట్టపర్తిరూరల్, నవంబర్ 21, ప్రభాతవార్త



బహుమతులు ప్రదానం చేస్తున్న దృశ్యాలు

భగవాన్ సత్యసాయి బాబా వారి 98వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని దేశ వ్యాప్తంగా ప్రతియేటా ఆనవాయితీ ప్రాథమిక, ఉన్నత పాఠశాలలు, మరియు ఇంటర్ డిగ్రీ కళాశాలల్లో వ్యాసరచన పోటీలు నిర్వహిస్తారు. అందులో భాగంగా ఈ యేట మాతృదేవోభవ అన్న అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించగాఈ పోటీల యందు దేశవ్యాప్తంగా 7,225 విద్యాసంస్థలకుగాను 3,60,585మంది విద్యార్థులు పాల్గొన్నారు. వారిలో 30 మంది అమ్మాయిలు, ముగ్గురు అబ్బాయిలు విజేతలుగా నిలిచారు. ఈ పోటీలలో విజేతలుగా నిలిచిన వారికి మంగళవారం ఉదయం సాయికుల్వంత్ సభామందిరం నందు, శ్రీసత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్.జె.రత్నాకర్, గ్లోబల్ కౌన్సిల్ చైర్మన్ చక్రవర్తి, ఆల్ఇండియా సాయి సంస్థల అధ్యక్షుడు నిమిష్‌పాండ్యల చేతుల మీదుగా బంగారు పతకాలను, సర్టిఫికెట్లను బహూకరించారు. అనంతరం సాయి విద్యార్థులు భక్తిగీతాలను ఆలపించారు. ఈ వేడుకలలో విద్యార్థుల తల్లిదండ్రులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పెడపల్లిలో విద్యార్థి అదృశ్యం

పుట్టపర్తిరూరల్, నవంబర్ 21, ప్రభాతవార్త



అదృశ్యమైన విద్యార్థి చరణ్‌కుమార్ (ఫైల్‌ఫోటో)

మండల పరిధిలోని పెడపల్లి గ్రామంలో విద్యార్థి పి.చరణ్ కుమార్ అదృశ్యమైన ఘటన చోటు చేసుకుంది. పెడపల్లి గ్రామంలోని పి.కిష్టప్ప, లీలావతిలకుమారుడైన చరణ్‌కుమార్ పెడపల్లి ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్నాడని, పాఠశాలకు సరిగ్గా వెళ్ళడం లేదని తండ్రి మందలించడంతో ఆదివారం సాయంత్రం నుండి కనిపించడం లేదని అన్ని చోట్ల వెతికినా ఎక్కడా కనిపించకపోవడంతో మంగళవారం స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు కుటుంబాలు తెలియజేశారు. ఈ ఘటనపై పుట్టపర్తి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలియజేశారు.

## జగన్‌తోనే రాష్ట్రాభివృద్ధి

**- కుంచిటి వక్కలిగ కార్పొరేషన్ డైరెక్టర్ రాజేశ్వరి శంకర్‌రెడ్డి**



జెండా ఆవిస్కరణ దృశ్యం

**అమరాపురం,నవంబర్ 21, ప్రభాతవార్త:** ముఖ్య మంత్రి వైస్ జగన్‌తోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని కుంచిటి వక్కలిగ కార్పొరేషన్ డైరెక్టర్ రాజేశ్వరి శంకర్‌రెడ్డి తెలిపారు.మంగళవారం బసవనపల్లి గ్రామ సచివాలయం ఆవరణంలో ఈ రాష్ట్రానికి జగన్ ఎందుకు కావాలంటే అనే కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె బస్టాండ్‌లో పార్టీ జెండా అవిస్కరించారు.అదే విధంగా అమె సచివాలయం ఎదుట సంక్షేమ పథకాల వివరాలను డిస్‌ప్లే చేశారు.అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ముఖ్య మంత్రి చెప్పిన మాట ప్రకారం హామీలను నెరవేర్చారని తెలిపారు.అనేక సంక్షేమ పథకాల లబ్ధిని డీబిటి ద్వారా పేదలకు అందిస్తున్న ఘనత జగన్‌దే నని తెలిపారు.సంక్షేమ పథకాల ద్వారా పేదలు ఆర్థికంగా నిలదొక్కుకుంటారని తెలిపారు.మళ్ళీ జగన్ సీఎం అయితేనే సంక్షేమ పథకాలు అమలవుతాయని తెలిపారు.వలంటీర్లు కూడా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని కోరారు.ప్రతి కుటుంబం జగన్‌కు అండగా ఉండాలని కోరారు.జగన్ ముఖ్యమంత్రిని చేసుకుంటే మనకు భవిష్యత్తు ఉంటుందన్నారు.అదేవిధంగా స్థానిక స్థానికి సర్పంచ్ నరపసింహప్ప ఆధ్వర్యంలో ప్రతి ఇంటికి వెళ్లి నాయకులు జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలను వివరించారు.ఈ కార్యక్రమంలో జేసిఎస్ కర్వీనర్ శ్రీనివాసరెడ్డి,మండల కన్వీనర్ త్రిలోక్‌నాథ్,జడ్పిటిసి నరసింహమూర్తి,ఎంపీపీ ఈరన్న,డైరెక్టర్ చిక్కన్న,సర్పంచ్ నరసింహప్ప,ఎంపిటిసి నరసింహమూర్తి,గ్రామ కార్యదర్శి గోపి కృషణ,ఈఓఆర్‌డి నాగముని,వీఆర్ఓ శివన్న,స్థానికి నాయకులు దావాకర్ తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ బియ్యం ఎక్కడికి పోలేదు

-ప్రజల వద్దకే చేరుతోంది

-మాజీవైస్‌చైర్మన్ ఎల్లనూరు మాదాసు జాన్సన్



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ వైస్‌చైర్మన్ జాన్సన్

**తాడిపత్రిఅర్బన్, నవంబర్ 21 ప్రభాతవార్త**

రేషన్ బియ్యం ఎక్కడికి పోలేదని ప్రజల వద్దకే చేరుతోందని మాజీవైస్‌చైర్మన్ ఎల్లనూరు మాదాసు జాన్సన్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన పట్టణంలోని వైసిపి కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రేషన్ బియ్యాన్ని పలువురు అమ్ముకుంటున్నారని సోమవారం రోజున మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి మీడియా ముఖంగా మాట్లాడడం సరికాదన్నారు. ఇది కేవలం నిరాధార ఆరోపణలు మాత్రమేనన్నారు. నిజా నిజాలను ప్రజలకు తెలపాలన్న ఉద్దేశ్యంతోనే ఈ మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం వైసిపి ప్రభుత్వంలో ఎలాంటి అక్రమాలకు తావులేదన్నారు. ఒక వ్యక్తి రేషన్ మరొకరికి ఇవ్వలేమని ఒక వ్యక్తి వేలిముద్ర వేస్తేగానే అతని రేషన్ బియ్యం కానీ, ఇతర సరుకులు తీసుకోలేని పద్దతిలో ఇప్పుడున్న ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. ఇదంతా ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నమన్నారు. ఎన్నికలు దగ్గర పడుతున్న కారణంగా ఎలాగైనా ప్రజల మెప్పు పొందాలని వైసిపి ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారన్నారు. అవినీతి జరిగి వుంటే నిరూపించాలన్నారు. ఎవరు ఎన్ని ఎత్తులు వేసినా వచ్చేది వైసిపి ప్రభుత్వమేనని ఆయన పేర్కొన్నారు.

## చిక్కేపల్లిలో తేదేపా నాయకుల పర్యటన



భౌతికదేహం వద్ద నివాళులు అర్పిస్తున్న జెసి అశ్మిత్‌రెడ్డి

**యాడికి, నవంబర్ 21 ప్రభాతవార్త**

మండలంలోని చిక్కేపల్లిలో మంగళవారం తేదేపా నియోజకవర్గం ఇన్‌చార్జ్ జె.సి అశ్మిత్‌రెడ్డి, మండల కన్వీనర్ రుద్రమనాయుడు మండల తేదేపా నాయకులతో కలిసి భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని పలు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. యాడికిలో తేదేపా నాయకుడు కోడూరు నీలకంఠారెడ్డి తండ్రి వెంకటరెడ్డి అనారోగ్యంతో మృతి చెందడంతో జె.సి అశ్మిత్‌రెడ్డి ఆయన భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబసభ్యులను ఓదార్చి తన ప్రగాఢసానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లాస్-1 కాంట్రాక్టర్ చవ్వా గోపాల్‌రెడ్డి, లక్ష్మణ్, పలువురు తేదేపా నాయకులు పాల్గొన్నారు.

## తాగునీటి సమస్యపై కాలనీవాసుల నిరసన



ఆంజనేయస్వామి కాలనీవాసులతో మాట్లాడుతున్న పంచాయతీ ఇఒ ఎర్రిస్వామి

**యాడికి, నవంబర్ 21 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని బుగ్గ రోడ్డు ఆంజనేయస్వామి కాలనీకి గత పది రోజుల నుండి తాగునీరు సరఫరా కావడంలేదని మంగళవారం మహిళలు, కాలనీవాసులు పెద్దఎత్తున గ్రామ పంచాయతీ కార్యాలయానికి చేరుకుని నిరసన వ్యక్తం చేశారు. తమ కాలనీకి పది రోజుల నుండి తాగునీరు సరఫరా కావడంలేదని ఇన్ని రోజులుగా తాగునీరు లేకపోతే ఎలా జీవించాలని అధికారులతో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇఒ ఎర్రిస్వామి మాట్లాడుతూ మోటర్‌కు సంబంధించి స్టార్టర్ చెడిపోవడంతో ఈ సమస్య ఉత్పన్నమైందని త్వరలోనే మరమ్మతు చేయిస్తామని అంత వరకు తాగునీటి ట్యాంకులను కాలనీవాసులకు పంపి దాహార్తి తీరుస్తామని హామి ఇవ్వడంతో వారు శాంతించి వెనుతిరిగారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయస్వామికాలనీవాసులు, వారికి తేదేపా మండల కన్వీనర్ రుద్రమనాయుడు, నాయకులు మద్దతు తెలిపారు.

## చంద్రబాబు గెలుపే లక్ష్యం



టిడిపి పథకాల కరపత్రాలను అందచేస్తున్న నాయకులు

**అమడగూరు, నవంబర్ 21 ప్రభాతవార్త**

టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన 6 పథకాలపై మండలంలోని నిలువురాతిపల్లిలో మండల టిడిపి నాయకులు మంగళవారం ఇంటింటా విస్తృత ప్రచారాన్ని చేపట్టారు. చంద్రబాబు గెలుపే లక్ష్యంగా టిడిపి పథకాలను ప్రజలకు వివరించారు. పరిపాలించడం చేతకాక చంద్రబాబుపై కక్షపూరితంగా అక్రమ అరెస్ట్‌తో టిడిపి నాయకులపై బెదిరింపులకు గురిచేస్తున్నారన్నారు. ఆంధ్రప్రదేశ్ అప్పుల ఊబిలో కురుకపోయిందని విమర్శించారు. చంద్రబాబును గెలిపించుకోవాల్సిన అవసరం ఆవశ్యకత ప్రజలకు, రాష్ట్రానికి వుందని బాబు ముఖ్యమంత్రి అయితే నిరుద్యోగులకు భవిష్యత్తు వుంటుందని వారు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సంఘం అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రామాంజులనాయుడు, యూనిట్ ఇన్‌చార్జ్ భాస్కర్, బూత్ కన్వీనర్ సిద్ధప్ప, తేదేపా నాయకులు నాగేంద్రరెడ్డి, మాజీ డీలర్ ప్రసాద్, జగదీష్, వినోద్, తదితరులు పాల్గొన్నారు.

## భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో పాల్గొన్న జెసి ప్రభాకర్‌రెడ్డి



కార్యక్రమంలో పాల్గొన్న జె.సి ప్రభాకర్‌రెడ్డి

**తాడిపత్రిఅర్బన్, నవంబర్ 21 ప్రభాతవార్త**

తాడిపత్రి పట్టణంలోని సిపిఐ కాలనీలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి తిరుగుతూ ప్రజల కష్టాలను తెలుసుకున్నారు. సమస్యలు వుంటే తెలియచేయాలని ప్రజలను కోరారు. సమస్యలు వున్న చోట అక్కడికక్కడే పరిష్కరించుకుంటూ ముందుకు సాగారు. ఈ కార్య క్రమంలో టిడిపి కౌన్సిలర్ మల్లికార్జున, జె.సి అభిమానులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బొప్పేపల్లిలో ఏపికి జగనే ఎందుకు కావాలి



సంక్షేమ పథకాల పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

**యల్లనూరు, నవంబర్ 21 ప్రభాతవార్త**

మండలంలోని బొప్పేపల్లి గ్రామ సచివాలయంలో మంగళవారం ఆంధ్రప్రదేశ్‌కు మళ్లీ జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమాన్ని ఇఒఆర్‌డి విజయశేఖర్‌నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు జగనే ఎందుకు మళ్లీ సిఎం కావాలో వివరించారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకుడు దేవన సుబ్బిరెడ్డి, సర్పంచు లక్ష్మీ క్క, పంచాయతీ కార్యదర్శి సుజాత, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## 29న ఉచిత వైద్య శిబిరం

**ఓబుళదేవరచెరువు, నవంబర్ 21, ప్రభాతవార్త**

రోటరీ క్లబ్, ఇన్నర్ వీల్ క్లబ్ ధర్మవరం వారి సంయుక్తంగా ఈ నెల 29(బుధవారం) కొండకమర్లలో ఉచిత కంటి ఆపరేషన్లు మరియు పంటి చికిత్స వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు క్యాంప్ ఛైర్మెన్ రమేష్, ఇన్నర్ వీల్ క్లబ్ ఐఎస్ఓ రాజేశ్వరిలు తెలియచేశారు. మండల కేంద్రంలోని అభయాంజనేయస్వామి ఆలయం వద్ద మంగళవారం విలేకరులతో వారు మాట్లాడుతూ...రోటరీ క్లబ్, ఇన్నర్ వీల్ క్లబ్ ఆధ్వర్యంలో గత 30 సంవత్సరాలుగా ఉచిత కంటి వైద్య క్యాంపుల నిర్వహించి దాదాపు 35 వేల మందికి కంటి ఆపరేషన్లు చేయించామన్నారు. కీర్తి శేషులు డాక్టర్ రామాంజినేయులు, విజయలక్ష్మి మరియు శ్రీరాముల జ్ఞాపకార్థం బెంగళూరు శకంర కంటి ఆసుపత్రి, జిల్లా అంధత్వ నివారణ సంస్థ వారి సహకారంతో ఆషా ఆసుపత్రి వైద్యులు డాక్టర్ విక్రమ్ టీం పర్యవేక్షణలో కొండకమర్లలోని ప్రతిమా స్కూల్ వద్ద ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నామన్నారు. కంటి వైద్య నిపుణులచే కంటి పరీక్షలు నిర్వహించి కంటి ఆపరేషన్లు అవసరమైన వారికి రోటరీ క్లబ్, ఇన్నర్ వీల్ క్లబ్ వారి ఖర్చులతో భోజనం, వసతి సౌకర్యం కల్పించి బెంగళూరు శంకర కంటి అసుపత్రిలో కంటి ఆపరేషన్లు, కళ్లలో లెన్స్ అమర్చడం జరుగుతుందన్నారు. కంటి ఆపరేషన్లు అవసరమగు వారు ఫోన్ నెంబర్, ఆధార్, రేషన్ లేదా ఓటర్ గుర్తింపు కార్డు జిరాక్స్ కాపీలతో పాటు మూడు పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు వెంట తీసుకురావాలన్నారు. చికిత్స అనంతరం కొండకమర్లకు చేరుస్తామన్నారు. కావున ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో నాగేళ్ల రవికుమార్, మణికంఠ, గోవర్ధన్‌రెడ్డి, మారాల పుల్లప్ప, జాలా శ్రీనివాసులు, తోయరాజు తదితరులు పాల్గొన్నారు.

## కిమ్స్ సవేరాలో అరుదైన వైద్య చికిత్సలు



శస్త్ర చికిత్సలు పొందిన మహిళతో వైద్యులు

**అనంతపురం సిటీ, నవంబర్ 21 ప్రభాతవార్త**

ప్రతి లక్ష మంది జనాభాలో కేవలం 2 నుంచి 5 మాత్రమే వచ్చే అత్యంత అరుదైన, అత్యంత ప్రమాదకరమైన మయాస్థెనియా గ్రెవిస్ అనే వ్యాధి కారణంగా సంభవించే కండరాల బలమీనత సమస్య వల్ల ఊపిరి అందని పరిస్థితికి చేరుకున్న ఓ గృహిణికి అనంతపురంలోని కిమ్స్ సవీరా ఆసుపత్రి వైద్యులు విజయవంతంగా చికిత్స చేసి, ప్రాణాపాయం నుంచి రక్షించారు. ఇందుకు సంబంధించిన వివరాలను ఆసుపత్రికి చెందిన సీనియర్ కన్సల్టెంట్ న్యూరాలజిస్టు డాక్టర్ కె.జాషువా కాలెజ్ వివరించారు. గుత్తి ప్రాంతానికి చెందిన సుజాత అనే 50 ఏళ్ల గృహిణికి రెండు సంవత్సరాల క్రితం మయాస్థెనియా గ్రెవిస్ వ్యాధి నిర్ధారణ అయ్యింది. అప్పటి నుంచి కనీసం నెల-రెండు నెలలకు ఒకసారి ఆమె వైద్యులను సంప్రదిస్తూ తగిన మందులు వాడుతుండాలి. ఇది అత్యంత అరుదైన, ప్రమాదకరమైన వ్యాధి, లక్ష జనాభాలో కేవలం ఇద్దరి నుంచి ఐదుగురికి మాత్రమే వస్తుంది. దానికి తోడు, ఈ వ్యాధి వచ్చిన వారిలో దాదాపు 30 శాతం మంది మరణించే ప్రమాదం కూడా ఉంటుందని తెలిపారు. అత్యంత ప్రమాదకరమైన అరుదైన మయెస్థిమియా గ్రెవిస్ వ్యాధికి తొలిసారిగా కిమ్స్ సవేరా ఆసుపత్రిలో చికిత్స చేసినందుకు ఎంతో సంతోషంగా ఉందని, ఎమర్జెన్సీ వైద్య నిపుణులు, ఐసియు వైద్య బృందం, నర్సులు అందరూ సుజాతను కంటికి రెప్పలా కాపాడుకున్నారన్నారు. దీంతో అమె కోలుకుని డిశ్చార్జి అయ్యారని డాక్టర్ జోషువా కాలెజ్ వివరించారు.

## కమిషనర్‌కు స్వాగతం పలుకుతున్న దృశ్యం



కెజిబివి సెక్రెటరీకి సన్మానిస్తున్న దృశ్యం

**అనంతపురం న్యూటౌన్, నవంబర్ 21 ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ కెజిబివి స్టేట్ సెక్రెటరీ డి.మధుసూధనరావు అనంతపురం జిల్లా పర్యటన సందర్భంగా వారిని అలెగ్జాండర్ హోటల్‌లో అనంతపురం జిల్లా అసిస్టెంట్ కమిషనర్ ప్రభుత్వ ఎగ్జామినేషన్ హెచ్.గోవిందనాయక్, ఆంధ్రప్రదేశ్ వైఎస్ఆర్‌టిఎఫ్ ఫెడరేషన్ వ్యవస్థాపకుడు, రాష్ట్ర అధికార ప్రతినిధి కె.ఓబుళపతిలు మర్యాద పూర్వకంగా కలిసి దుశ్శాలువా కప్పి పుష్పగుచ్చం ఇచ్చి అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యస్‌యస్ఎ సిబ్బంది, గోపాల్‌కృష్ణ, గోవిందరెడ్డి, చంద్రమోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సియం జగన్‌తోనే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి



వైసిపి జెండాను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే



అభివృద్ధి పథకాల బోర్డ్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

**నల్లచెరువు, నవంబర్ 21, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని పికొత్తపల్లి గ్రామ సచివాలయం పరిధి నందు నిర్వహించిన ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమంలో కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్దారెడ్డి పాల్గొన్నారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం డిబిటి, నాన్‌డిబిటి ద్వారా సంక్షేమ పథకాలను డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో చేపట్టిన ప్రతి సంక్షేమ పథకం కూడా ఒక మైలురాయి వంటిదేన్నారు. ఈ సంక్షేమ కార్యక్రమాల యొక్క గొప్పతనాన్ని ప్రజల్లోకి తీసుకెళ్ళాలని ఒక్క వైసిపి పార్టీ నాయకులు , కార్యకర్తలు విరివిగా పాల్గొని ప్రజల్లోకి ప్రభుత్వ కార్యక్రమాలను తీసుకెళ్ళాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిపిలు రమణారెడ్డి, వైస్‌ఎంపిపి నారాయణస్వామి, మండల కన్వీనర్ హైదర్‌వలి, సహకార సంఘం అధ్యక్షులు కుర్లి జయచంద్రారెడ్డి, వైసిపి నాయకులు నిరంజన్‌రెడ్డి, ఆలయ చైర్మెన్ భాస్కర్‌రెడ్డి, కన్వీనర్లు, జేసిఎస్ కన్వీనర్ రాజశేఖర్, ఉత్తన్న, రామాంజి, సర్పంచ్‌లు శ్రీనాథ్‌రెడ్డి, హరినాథ్‌రెడ్డి, వివిధ శాఖల చైర్మెన్‌లు, సచివాలయ సిబ్బంది, గ్రామ వాలంటీర్‌లు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



సమావేశంలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే సిద్దారెడ్డి

## రైతుల సమస్యల పట్ల తక్షణమే స్పందించకపోతే చర్యలు తప్పవు

- రెవెన్యూశాఖ అధికారుల ప్రగతి పరిశీలన సభలో రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి క్రిష్ణభైరేగౌడ హెచ్చరిక



జిల్లాధికారి కార్యాలయంలో రెవెన్యూశాఖ ప్రగతి పరిశీలన సభలో ప్రసంగిస్తున్న రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి క్రిష్ణభైరేగౌడ

**బళ్లారి, నవంబర్21, ప్రభాతవార్త**

జిల్లాలో రైతులకు సంబంధించి ఎటువంటి సమస్య ఉన్నా నిర్ణీత గడువులో పరిష్కరించి వారికి మేలు చేయాలని, లేనిపక్షంలో అలక్ష్యంతో వ్యవహరించిన అధికారులు, సిబ్బంది ఎవరైనా సరే ఉపేక్షించేదిలేదని, చర్యలు తప్పవని రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి క్రిష్ణభైరేగౌడ హెచ్చరించారు. జిల్లాధికారి కార్యాలయం సభాభవనంలో మంగళవారం జరిగిన రెవెన్యూశాఖ ప్రగతి పరిశీలన సభలో మాట్లాడిన ఆయన కరవు కారణంగా జిల్లాలో హానీకి గురైన పంటల సమీక్ష పూర్తి అయ్యింది. 33శాతం మేరకు రైతుల భూముల విస్తీర్ణంకు సంబంధించి సమాచారం స్పష్టంగా నమోదు చేయలేదు. రెవెన్యూ అధికారుల ఇటువంటి బద్ధకపు చర్యతో రైతులకు అన్యాయం జరుగుతుందన్నారు. కరవు పరిహారం డబ్బు రైతులకు ఆన్‌లైన్ ద్వారానే చేరుతుంది. ఫ్రూట్స్ అనే సాంకేతిక విధానంతో రైతుల పూర్తి భూవిస్తీర్ణం వివరాలు నమోదు చేసినప్పుడు మాత్రమే వారికి న్యాయయుతంగా పరిహారం చేరుతుందని పేర్కొన్నారు. బళ్లారి జిల్లాలో పంటల సమీక్ష జరిగినా 33శాతం మేరకు రైతుల భూవిస్తీర్ణం వివరాలు ఫ్రూట్స్ విధానంలో పూర్తిగా నమోదు చేయలేదు ఎందుకు అని ప్రశ్నించారు. ప్రభుత్వ ఆదేశాలు పాటించడం మీకు కష్టమా? అని అధికారులపై విరుచుకుపడ్డారు. విలేజ్ అకౌంటెంట్‌లకు వారి అధికారం పరిధిలో ఏ రైతుకు ఎక్కడ ఎన్ని ఎకరాల భూమి ఉన్నదని అన్న కనీస సమాచారం ఉంటుంది. ఈ వివరాలతో మళ్లీ రైతుల్ని సంప్రదించి డిజిటల్ రూపంలో నమోదు చేయాలని సూచించారు. అప్పుడే రైతులకు సక్రమంగా పరిహారం అందే అవకాశం ఉంటుందన్నారు. రాష్ట్రంలో 70శాతం మేరకు చిన్న, సన్నకారు రైతులు ఉన్నారు. కేంద్ర ప్రభుత్వపు పాత అంకె సంఖ్యల ప్రకారం రాష్ట్రంలో చిన్నపాటి రైతుల సంఖ్య 44 శాతం మాత్రమే ఉన్నదని, దీని వల్ల రాష్ట్రానికి లభ్యమయ్యే కేంద్ర కరవు పరిహార డబ్బులోనూ అన్యాయం జరుగుతుందని తెలిపారు. కావునా విలేజ్ అకౌంటెంట్లు రైతుల పహాణీని ఆధార్ నంబర్‌తో లింక్ చేస్తే తప్పా చిన్నరైతుల వివరాలు స్పష్టంగా తెలుస్తాయని చెప్పారు. త్వరలోనే ఇందుకు సంబంధించి ఒక యాప్‌ను అభివృద్ధిపరచడం జరుగుతుందని రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి క్రిష్ణభైరేగౌడ సభకు తెలిపారు. బళ్లారి జిల్లాలో ఎక్కడ తాగునీటి సమస్య తలెత్తినా ప్రయివేట్ ట్యాంకర్‌ల ద్వారా నీటి సరఫరా అందించాలి. ఇప్పటి నుంచే టెండర్‌లను ఆహ్వానించి తాగునీటి సరఫరాకు గ్రామీణ ప్రాంతాల్లో సమస్య లేకుండా ముందు జాగ్రత్త వహించాలని, ప్రతి తాలూకాలో ఎమ్మెల్యేల నేతృత్వంలో టాస్క్‌ఫోర్స్ కమిటీని ఏర్పాటు చేయడం జరుగుతుందని చెప్పారు. పరిష్కృతం కాని భగర్ హుకుం అర్జీల విషయమై దృష్టి సారించిన మంత్రి ఫారం-50, 53, 57కు సంబంధించి అక్రమ, సక్రమంతో భూసాగు పట్టాలు ఇవ్వాలని కోరుతూ బళ్లారిలో వేలాది మంది రైతుల నుంచి అర్జీలు వచ్చాయని, ఫారం-53 కింద సుమారు 25 వేలు పెండింగ్‌లో అర్జీలు ఉన్నాయని, వీటిని ఎందుకు పరిష్కరించలేదని మంత్రి అసహనం వ్యక్తం చేశారు. ఫారం-57 అర్జీలతో కలిసి జిల్లాలో మొత్తం 1 లక్షకు పైగా రైతుల అర్జీలు వచ్చాయని, సంవత్సరంలోగా వీటన్నింటినీ పరిష్కారం చేయాలని, ప్రతివారం ప్రగతి యాప్‌లో అప్ డేట్ చేయాలని, లేనిపక్షంలో తహసీల్దార్‌లకు నోటీసులు ఇవ్వాల్సి వస్తుందని అధికారుల్ని మంత్రి భైరేగౌడ హెచ్చరించారు. ఈ సందర్భంలో జిల్లాధికారి ప్రశాంత్‌కుమార్‌మిశ్రా, జెడ్పీ సీఈఓ రాహుల్‌శరణప్ప సంకనూరు, రెవెన్యూ కమిషనర్ సునీల్‌కుమార్, కంప్లీ ఎమ్మెల్యే గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల మద్దతే అంతిమ తీర్పు



కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే దృశ్యం

**గాండ్లపెంట,నవంబర్ 21,ప్రభాతవార్త**

మండల పరిధిలోని కురుమామిడి గ్రామ సచివాలయం పరిధిలో నిర్వహించిన ఆంధ్రప్రదేశ్‌కి జగన్ ఎందుకు కావాలంటే కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ పివీ.సిద్ధారెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్య మంత్రి జగన్ ప్రతిష్టాత్మకంగ చేపట్టిన కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు.జగనన్న అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్షేమ కార్యక్రమాల ద్వారా ప్రజలకు ఏమి మేలు జరిగిందో తెలియజేస్తూ వారి మద్దతును తీసుకోవాలన్నారు.ప్రజల మద్దతు అంతిమ తీర్పుగా భావించి జగన్మోహన్‌రెడ్డికి ప్రజా మద్దతును కూడా కట్టేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంపిటిసిలు,జడ్పిటిసిలు,మండల ఆధికారులు,వైస్ ఎంపిపిలు,కో అప్షన్ సభ్యులు,ఎంపిటిసిలు,మండల కన్వీనర్లు, జేసిఎస్ ఇంచార్జ్‌లు,సర్పంచ్‌లు, వివిధ శాఖల యైర్మన్‌లు,డైరెక్టర్లు,మాజీ ప్రజా ప్రతినిథులు,సోషియల్ మీడియా సోదరులు,పోలింగ్ బూత్ మేనేజర్లు, సచివాలయ కన్వీనర్లు, సంబంధిత మున్సిపల్ అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు,వైసిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికులు కలెక్టర్ కార్యాలయం

# వద్ద మహాధర్నా..వంటా.. వార్పు

- మాట నిలబెట్టుకో జగన్ ముందుంది ముసళ్ల పండగ - సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.ఓబులు



నడి రోడ్డుపైనే భోజనం చేస్తున్న దృశ్యం



సమావేశంలో మాట్లాడుతున్న సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.ఓబులు

**అనంతపురం అర్బన్, నవంబర్ 21 ప్రభాతవార్త**

ఏపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సిఐటి యు) రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మున్సిపల్ పారిశుద్ధ్య, ఇంజినీరింగ్, రెగ్యులర్ కార్మికు లు, మలేరియా కోవిడ్ గ్యార్బజ్ కార్మికులు జిల్లా వ్యాప్తంగా ఉన్న కార్మికులందరూ సంగమేశ్వర సర్కిల్ నుంచి ప్రదర్శనతో కలెక్టర్ ఆఫీస్ వద్దకు చేరుకుని వంటా-వార్పు నిరసన కార్యక్రమం కలెక్టర్ ఆఫీస్ ముందు కూర్చుని భోజన కార్యక్రమం సైతం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.ఓబులు, జిల్లా ప్రధాన కార్య దర్శి ఎస్.నాగేంద్రకుమార్, మున్సిపల్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు కె. నాగ భూషణం హాజరై మాట్లాడుతూ.. మున్సిపల్ కార్మికులకు ముఖ్యమంత్రి ఇచ్చి న హామీలు నాలుగు సంవత్సరాలు పైగ అయినా ఏ ఒక్క సమస్య పరి ష్కా రం చేయునటువంటి పరిస్థితి, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మున్సిపల్ కార్మి కులందరిని దశలవారీగా క్రమబద్దీకరణ చేస్తామని వాగ్దానం చేయడం జరిగి ందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమానికి సీఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వెంకటనారాయణ, సిఐటియు నగర అధ్యక్షులు గురురాజ, జిల్లా వ్యాప్తంగా అన్ని మున్సిపల్ అధ్యక్ష కార్యదర్శిలు, అనంతపురం బండారి ఎర్రిస్వామి, తిరుమలేశు, రాము, తిప్పే స్వామి, రామాంజినేయులు, వన్నురప్ప, నరసిం హామూర్తి, సూర్యనారా యణ, వన్నూరుస్వామి, జగదీష్ ఇంజినీరింగ్ జిల్లా నాయకత్వం మల్లికార్జున, సంజీవరాయుడు, ఓబుల్‌పతి, మురళీ, పోతుల య్య, సూర్య నారాయణ, కార్మికులందరూ జిల్లా వ్యాప్తంగా ఇవ్వడం జరిగిం ది. అనంత పురం జిల్లా మున్సిపల్ ఉద్యోగ కార్మిక సంఘం సిఐటియు పాల్గొన్నారు.

